క్లుప్తంగా

కబడ్డీ పోటీల నిర్వహణ

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నాగసాలలో దసరా పండుగను పురస్కరించుకుని కబడ్డీ పోటీలు నిర్వహించారు. గ్రామంలోని నాలుగు జట్లు పోటీ పడగా అక్షిత్ టీం ప్రథమ స్థానం, రామకృష్ణ టీం ద్వితీయ స్థానం సాధించాయి. గెలుపొందిన వారికి వార్డు కౌన్సిలర్ నవనీత అభినందించి అవార్డులను అందజేశారు. గ్రామ పేరును నిలబెట్టేందుకు యువత పాటుపడాలని పిలుపునిచ్చారు.

జాషువా కవిత్వం ఓ చైతన్య స్ఫూర్తి



మహబూబ్‌నగర్ రూరల్: కులమత అసమానతలపై అక్షర యుద్ధం చేసి సమతా భావాన్ని నిర్మించిన మహాకవి గుర్రం జాషువా చిరస్మరణీయుడని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ కార్యాలయంలో జాషువా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యంరాజు, ఉపాధ్యక్షుడు వెంకట్రాములు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషి

జడ్చర్ల: బాదేపల్లి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన గ్రంథాలయ చైర్మన్ అయ్యన్న పేర్కొన్నారు. ఆదివారం బీసీ జాగృతి సంఘం ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయంలో పాఠకులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అందునాతనంగా తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయాదవ్, నర్సింహులు, మురళి, జహంగీర్ పాల్గొన్నారు.

పటాకులు కాల్చారని మూకుమ్మడి దాడి

జడ్చర్ల: లక్ష్మీనగర్ కాలనీలో శనివారం రాత్రి బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా పటాకులు కాల్చి సంబరాలు జరుపుకుంటున్న సమయంలో అదే కాలనీలో నివాసం ఉంటున్న మ రో వర్గానికి చెందినవారు ఆకస్మికంగా దాడులకు దిగిన ఘటనతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పటాకులు కాలుస్తున్న తమపై అకారణంగా వచ్చి గొడవ పెట్టుకుని తనతోపాటు కుటుంబ సభ్యులపై దాదాపు 20మంది మూకుమ్మడిగా దాడులకు పాల్పడ్డారని కాలనీకి చెందిన శివకుమారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు.

తాళం వేసిన ఇంటికి కన్నం

గండీడ్: ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ఇంట్లోకి చొరబడి అందినకాడికి దోచుకెళ్లారు. ఈ ఘటన మండలంలోని వెన్నాచేడ్‌లో చోటుచేసుకుంది. గ్రామానికి పునిల్‌కుమార్ తమ బంధువులు చనిపోవడంతో దినవారాల్లో పాల్గొనేందుకు ఈనెల 25న బషీరాబాద్ మండలం జీవన్గికి కుటుంబ సభ్యులతా ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఆదివారం 8గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్నారు. ఇల్లు తాళం తీద్దామని చూసేసరికి తాళం విరగొట్టి ఉంది. అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా.. బీరువా తెరిచి ఉంది. అందులో ఉన్న మూడు, నాలుగు వేలు వరకు దోచుకెళ్లారు.

‘రిజర్వేషన్ల పరంగా అన్యాయం’

మహమ్మదాబాద్: మాదారి, మాదాసి కురవలకు అన్నిరకాలుగా అన్యాయం జరుగుతుందని మాదారి కురవ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రంగన్న పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాదాసి, మాదారి కురవలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము ఎస్సీ కులానికి చెందిన వారము కాగా.. బీసీల పేరుతో తమకు తీవ్ర నష్టం కలగజేస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగంలో కురుమ కులమే లేదని.. మాదాసి, మాదారి కురువ అని మాత్రమే ఉందన్నారు. కులధ్రువీకరణ పత్రం బీసీగా ఇస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల తాము రాజకీయ, ఉద్యోగపరంగా నష్ట పోతున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, వేణుగోపాల్, తిక్కన, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘జీపీ’ ఎదుట ఆందోళన

జడ్చర్ల: మండలంలోని చిన్న ఆదిరాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తడంతో గ్రామస్తులు ఆదివారం సచివాలయం ఎదుట ఆందోళనకు దిగారు. గ్రామంలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటర ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలని కోరినా ఫలితం లేకపోయిందన్నారు. జడ్చర్ల వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కారణంగా సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందులు తలెత్తినట్లు తెల్సిందని.. అధికారులు సకాలంలో సమస్యను పరిష్కరించి తాగునీటి సమస్య రాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



సిగ్నల్‌గడ్డ వంతెన అంతేనా!



సిగ్నల్‌గడ్డ వద్ద ఒకవైపు పూర్తయిన రైల్వే బ్రిడ్జి

- బ్రిడ్జి ప్రారంభానికి నోచుకోక వాహనాల రాకపోకలకు అసౌకర్యం
- మరోవైపు బ్రిడ్జి నిర్మాణం ఊసెత్తని వైనం
- సింగిల్ బ్రిడ్జి ఓపెన్ చేస్తే ట్రాఫిక్‌కు ఉపశమనం

జడ్చర్ల: జడ్చర్ల సిగ్నల్‌గడ్డ వద్ద 167వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులకు సంబంధించి రైల్వే బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేసి దసరా పండుగ నాటికి ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏండ్ల తరబడి పడుతున్న ఇబ్బందులకు చెక్‌పడేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి బ్రిడ్జి పనులు దసరాలోగా పూర్తి చేస్తే పండుగ సందర్భంగా ప్రారంభించుకుందామంటూ సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఇప్పటికే ఆదేశించారు. దసరా పండుగ సందర్భంగా ఇక్కడ ట్రాఫిక్ విపరీతంగా పెరిగే పరిస్థితి ఉండడంతో త్వరితగతిన పెండింగ్ పనులను పూర్తి చేసి బ్రిడ్జిని ప్రారంభిస్తే రాకపోకలకు కొంత ఉపశమనం లభిస్తుందని ఇక్కడి ప్రజ లు భావిస్తున్నారు. అంతేగాక సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం జడ్చర్ల మీదుగా కోడంగల్ వెళ్లే పరిస్థితి ఉండడంతో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యేలా వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. దీంతో బ్రిడ్జి పూర్తిస్థాయిలో దసరా నాటికి వినియోగంలోకి రానుందని భావిస్తున్నారు.

లోడ్ టెస్టింగ్ పెండింగ్

బ్రిడ్జి పనులు దాదాపు పూర్తయినా లోడ్ టెస్టింగ్ చేయాల్సి ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. కొత్త బ్రిడ్జి లోడ్ సామర్థ్యం స్థాయి ఎంతవరకు ఉండబోతుందో అధికారులు అంచనా వేయనున్నారు. ఇందుకు దాదాపు వారం రోజులపాటు లోడ్ టెస్టింగ్ నిర్వహించిన తర్వాతనే బ్రిడ్జిని పూర్తి స్థాయిలో ప్రారంభించే పరిస్థితి ఉంటుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

నత్తేనయంగా పనులు

సిగ్నల్‌గడ్డ వద్ద రోడ్డు విస్తరణ పనులు నత్తేనయంగా సాగుతున్నాయి. పనులు ప్రారంభించి దాదాపు 4సంవత్సరాల పైనే అయ్యిందని, ఇప్పటికీ పూర్తికాలేకపోయిందని ప్రజలు పేర్కొంటున్నారు. గుడ్డిలో మెల్ల నయం చందంగా ఎలాగోలాగ ఒక వైపు సింగిల్ బ్రిడ్జి పూర్తయ్యిందని ఈ బ్రిడ్జిని ప్రారంభిస్తే రాకపోకలకు కొంత సౌకర్యం ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. దీని పక్కనే ప్రస్తుతం కొనసాగుతున్న బ్రిడ్జిని కూల్చి వేసి దాని స్థానంలో కొత్తగా బ్రిడ్జిని నిర్మించాల్సి ఉంది. అయితే ఆ బ్రిడ్జి పూర్తవడానికి ఎన్నేళ్ల గడువు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

దుమ్ము రేగుతుంది

సిగ్నల్‌గడ్డపై బ్రిడ్జికి రెండు వైపుల గల చౌరస్తాలలో బీటీ పనులు పూర్తి చేయక పోవడంతో దుమ్ము రేగుతుంది.ఈ రోడ్డుపై భారీ లోడ్‌తో వాహనాలు అధిక సంఖ్యలో వెళ్తుండడంతో దుమ్ములోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. దుమ్ము లేవకుండా రోడ్డుపై నీటిని పిచికారీ చేయాల్సి ఉన్నా చేయడంలేదు. వీఐపీల రాక, ర్యాలీలు, ధర్నాల సమయంలో రోడ్డు దుస్థితి తెలియనీయకుండా ట్రాక్టర్‌తో నీటిని పిచికారీ చేస్తున్నారు తప్పా.. రెగ్యులర్‌గా చేయడం లేదు. త్వరితగతిన బీటీ పనులు పూర్తి చేస్తే దుమ్ము నుంచి కొంత విముక్తి లభించే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



బీటీ పనులు పెండింగ్‌లో ఉన్న సిగ్నల్‌గడ్డ

ప్రజా ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట



చెక్కులు పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రజా ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మూడు నెలల్లోనే 270 మందికి రూ.కోటి70లక్షల విలువైన చెక్కులు అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందినవారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం సరైన పత్రాలను క్యాంపు కార్యాలయంలో అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

చిన్నచింతకుంట/దేవరకద్ర: కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దమగ్నాపురంలో దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్‌ట్ కమిటీ చైర్మన్ ఉమ్మిగారి వెంకటేశ్, బలుసుపల్లి మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతయ్య, మాజీ వార్డుమెంబర్లతోపాటు గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు భారీ ఎత్తున ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారన్నారు. అనంతరం చిన్నవడ్డేమాన్‌లో ఎంబీ మిస్పా సంఘం నూతన చర్చ్‌ను ప్రారంభించారు. చర్చ్ ప్రహరీకి రూ.5లక్షల ప్రొసీడింగ్‌ను సంఘం సభ్యులకు అందజేశారు. అలాగే హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి, దేవరకద్ర, మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్లు కథలప్ప, ప్రశాంత్, నాయకులు శివకుమార్, అంబ్రేష్ తదితరులు పాల్గొన్నారు.



దమగ్నాపురంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

పెంపుడు కుక్కలపై జాగ్రత్త వహించాలి

భూత్పూర్: పెంపుడు కుక్కలపై యజమానులు జాగ్రత్త వహించాలని జిల్లా పశువైద్యాధికారి మధసూదన్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పశువైద్య కేంద్రంలో ప్రపంచ రెబీస్ దినోత్సవ సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేశారు. పెంపుడు కుక్కలతోపాటు వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని, రెబీస్ వ్యాధికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దాదాపు 50కిపైగా పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో ఏడీ వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి మధుసూదన్, సిబ్బంది ఉన్నారు.

జడ్చర్ల టౌన్: అవగాహనతోనే రేబిస్ వ్యాధిని తరిమికొట్టవచ్చని జిల్లా పశువైద్యాధికారి మధుసూదన్‌గౌడ్ పిలుపునిచ్చారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం బాదేపల్లి ఏరియా వెటర్నరి ఆస్పత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏడీ జగదీశ్వరి, డా.విభూషణ్‌రెడ్డి, వీఏ అరుణ్‌కుమార్, పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు.

కుక్కలకు రేబిస్ టీకాలు

గండేడ్/మహమ్మదాబాద్: ప్రపంచ రేబిస్ డే సందర్భంగా గండేడ్ మహమ్మదాబాద్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో వెటర్నరీ డాక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో పశువైద్యకేంద్రాల వద్ద ప్రత్యేక క్యాంపు నిర్వహించి కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేశారు. కార్యక్రమంలో వీఏఎస్ నరేందర్‌యాదవ్, జేవీఓ గోపాల్, వీఏలు తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్‌లో పెంపుడు కుక్కలకు టీకా వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి మధుసూదన్‌గౌడ్

మిడ్జిల్: మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో ఆదివారం పెంపుడు కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతిఅల్వాల్ రెడ్డి ప్రారంభించారు. పశువైద్యాధికారి శివరాజ్ పాల్గొన్నారు.

వీధికుక్కల పట్టివేత

జడ్చర్ల: పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టి వేశారు. శని, ఆదివారాల్లో పట్టణంలోని పలు కాలనీల్లో తిరుగుతున్న కుక్కలను పట్టి మహబూబ్‌నగర్‌లోని ఏబీసీ సెంటర్‌కు తరలించారు.

మండలాల వారీగా ఎంపీటీసీ రిజర్వేషన్లు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. మండలాల వారీగా ఇలా..

- అడ్డాకుల మండలంలోని పొన్నకల్ ఎస్టీ జనరల్, రాచాల బీసీ జనరల్, గుడిబండ జనరల్, పెద్ద మంగల్‌చేడ్ బీసీ మహిళ, బలేడ్‌పల్లి బీసీ మహిళ, వర్నే ఎస్సీ జనరల్, అడ్డాకుల జనరల్, తిమ్మాయిపల్లి బీసీ జనరల్, కందూర్ జనరల్.
- బాలానగర్ మండలంలోని మోతీఘన్‌పూర్ ఎస్టీ మహిళ, ఉడిత్యాల్-1 బీసీ జనరల్, ఉడిత్యాల్-2 ఎస్టీ జనరల్, నేరళ్లపల్లి బీసీ మహిళ, తిరుమలగిరి జనరల్, కేతిరెడ్డిపల్లి బీసీ జనరల్, చిన్నరేవల్లి ఎస్టీ జనరల్, పెద్ద రేవల్లీ ఎస్టీ జనరల్, హేమాజీపూర్ ఎస్సీ జనరల్, బోడజానంపేట్ బీసీ జనరల్, గుండేడ్ ఎస్టీ మహిళ, బాలానగర్ బీసీ మహిళ.
- భూత్పూర్ మండలంలోని తాటిపత్రి ఎస్టీ జనరల్, తాటికొండ-2 జనరల్, తాటికొండ-1 జనరల్ మహిళ, అన్నసాగర్ బీసీ మహిళ, పోతులమడుగు బీసీ మహిళ, పాతమొల్గర ఎస్సీ జనరల్, కొత్త మొలుగర జనరల్, మదిగట్ల ఎస్సీ మహిళ, ఎల్కిచర్ల బీసీ జనరల్, కరివెన బీసీ జనరల్.
- సీసీకుంట మండలంలోని బండర్‌పల్లి జనరల్, లాల్‌కోట జనరల్ మహిళ, పర్దీపూర్ బీసీ మహిళ, నెల్లికొండి బీసీ జనరల్, దమగ్నాపూర్ ఎస్సీ జనరల్, ఉడిత్యాల బీసీ మహిళ, మద్దూర్ జరనల్, సీ సీ కుంట -1 జనరల్, సీసీకుంట- 2 బీసీ జనరల్, అమ్మాపూర్ బీసీ జనరల్, కురుమూర్తి ఎస్సీ మహిళ.
- దేవరకద్ర మండలంలోని అజిలాపూర్ జనరల్, చిన్నరాజామూర్ బీసీ జనరల్, నాగారం ఎస్సీ జనరల్, గద్దెగూడెం జనరల్, గురకొండ జనరల్, గోపన్‌పల్లి బీసీ మహిళ, డోకూర్ బీసీ మహిళ, జీనుగురాల జనరల్ మహిళ, లక్ష్మీపల్లి బీసీ జనరల్.
- గండీడ్ మండలంలోని జక్కులపల్లి ఎస్సీ మహిళ, వెన్నాచేడ్ బీసీ జనరల్, రంగారెడ్డిపల్లి ఎస్సీ జనరల్, పెద్దవార్వల్ జనరల్, సల్కర్‌పేట్ జనరల్, పగిడాల్ ఎస్టీ జనరల్, కొండాపూర్ జనరల్, రుసుంపల్లి బీసీ మహిళ, కొంరెడ్డిపల్లి బీసీ జనరల్.
- హన్వాడ మండలంలోని పెద్దదర్పలి బీసీ జనరల్, హన్వాడ 1 జనరల్, హన్వాడ 2 బీసీ మహిళ, సల్లోనిపల్లి ఎస్టీ జనరల్, ఇబ్రాంబాద్ బీసీ జనరల్, మాదారం జనరల్, మునిమోక్షం ఎస్సీ జనరల్, గుండ్యాల్ బీసీ మహిళ, వేపూర్ బీసీ మహిళ, శేక్ పల్లి బీసీ జనరల్, బుద్దారం ఎస్టీ మహిళ, టంకర జనరల్, కొత్తపేట్ ఎస్సీ మహిళ,కొనగట్టుపల్లి జనరల్.
- జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి ఎస్టీ జనరల్, పోలేపల్లి ఎస్సీ జనరల్, ఖానాపూర్ ఎస్సీ జనరల్, ఉదండాపూర్ జనరల్, వెల్లూర్ బీసీ జనరల్, మల్లేబోయిన్‌పల్లిఎస్టీ మహిళ,ఆలూర్ ఎస్సీ మహిళ, బూర్గుపల్లి జనరల్ మహిళ, నసురుల్లాబాద్ బీసీ జ నరల్, అల్వాన్‌పల్లి బీసీ మహిళ,గంగాపూర్ బీసీ మహిళ, కోడ్గల్ బీసీ మహిళ, లింగంపేట్ బీసీ జనరల్, పెద్దఆదిరాల జనరల్, చిన్నఆదిరాల ఎస్టీ మహిళ.
- కోయిలకొండ మండలంలోనికొల్లాబాద్ బీసీ మహిళ, సురారం బీసీ జనరల్, శేరివెంకటాపూర్ ఎస్సీ జనరల్, మోదీపూర్ బీసీ జననల్, చంద్రాస్‌పల్లి ఎస్సీ మహిళ, లింగుపల్లి ఎస్టీ జనరల్, పార్‌పల్లి, బీసీ మహిళ, రాంపూర్ ఎస్టీ మహిళ, అభంగపట్నం జనరల్, గార్లపహాడ్ జనరల్, పెర్కివీడ్ బీసీ మహిళ, మల్కాపూర్ ఎస్టీ మహిళ, కోయిలకొండ- 1 బీసీ మహిళ, కోయిలకొండ-2 జనరల్ మహిళ, అంకిళ్ల- 1 జనరల్ మహిళ, అంకిళ్ల- 2 బీసీ జనరల్, ఎల్లారెడ్డిపల్లి బీసీ జనరల్, వింజమూర్ ఎస్టీ జనరల్.
- కౌకుంట్ల మండలంలోని అప్పంపల్లి జనరల్, తిరుమలాపూర్ బీసీ మహిళ, పేరూర్ జరల్ మహిళ, ఇస్రాంపల్లి ఎస్సీ జనరల్,కౌకుంట్ల బీసీ జనరల్.
- మహబూబ్‌నగర్ మండలంలోని ఫతేపూర్ ఎస్టీ జనరల్, వెంకటాపూర్ జనరల్ మహిళ, మనికొండ జనరల్, రాంచంద్రాపూర్ బీసీ జనరల్, మాచన్‌పల్లి ఎస్సీ జనరల్, కోటకదిర బీసీ జనరల్, అప్పాయిపల్లి బీసీ జనరల్, కోడూర్ బీసీ మహిళ, జమిస్తాపూర్ బీసీ మహిళ, ధర్మాపూర్ జనరల్ మహిళ, ఇప్పలపల్లి ఎస్సీ మహిళ, గాజుల్‌పేట్ జనరల్.
- మిడ్జిల్ మండలంలోని దోనూర్ జనరల్, వల్లభరావుపల్లి బీసీ మహిళ, కొత్తపల్లి బీసీ మహిళ, చిల్‌వేర్ బీసీ జనరల్, వాడ్యాల్ బీసీ జనరల్, వెల్గొమ్ముల జనరల్ మహిళ, బోయిన్‌పల్లి ఎస్సీ జనరల్, మిడ్జిల్ ఎస్సీ మహిళ, వేముల ఎస్టీ జనరల్.
- మహమ్మాదాబాద్ మండలంలోని నంచర్ల ఎస్సీ జనరల్, జూలపల్లి బీసీ జనరల్, మంగంపేట్ ఎస్టీ జనరల్, ముకర్లాబాద్ ఎస్టీ మహిళ, మహమ్మదాబాద్-2 బీసీ మహిళ, మహమ్మదాబాద్-1 బీసీ జనరల్, వెంకట్‌రెడ్డిపల్లి జనరల్ మహిళ, శేక్‌పల్లి బీసీ మహిళ, చౌదర్‌పల్లి ఎస్టీ జనరల్, గాధిర్యాల జనరల్.
- మూసాపేట్ మండలంలోని చక్రాపూర్ బీసీ జనరల్, వేముల బీసీ మహిళ, నందిపేట్ బీసీ మహిళ, కొంరెడ్డిపల్లి బీసీ జనరల్, నిజాలాపూర్ జనరల్, మూసాపేట్ జనరల్, జానంపేట్ జనరల్ మహిళ, పోల్కంపల్లి ఎస్సీ జనరల్.
- నవాబ్‌పేట్ మండలంలోని కొల్లూర్ బీసీ మహిళ, పోమాల్ ఎస్టీ జనరల్, కామారం బీసీ జనరల్, చౌడూర్ ఎస్టీ మహిళ, గురుకుంట బీసీ జనరల్, నవాబ్‌పేట్ జనరల్ మహిళ, కొండాపర్ బీసీ జనరల్, యన్మన్‌గండ్ల బీసీ మహిళ, కాకర్లపాడ్ ఎస్సీ మహిళ, తీగల్‌పల్లి జనరల్ మహిళ, కారుకొండ ఎస్సీ జనరల్, కూచూర్ ఎస్సీ జనరల్, ఇప్పటూర్ జనరల్, లోకిరేవు బీసీ మహిళ, కిషన్‌గూడ జనరల్.
- రాజాపూర్ మండలంలోని దోండ్లపల్లి ఎస్టీ మహిళ, తిరుమలా పూర్ ఎస్సీ జనరల్, కుచర్‌కల్ బీసీ జనరల్, రాజాపూర్ బీసీ మహిళ, ముదిరెడ్డిపల్లి జనరల్, ఈద్గాన్‌పల్లి ఎస్టీ జనరల్, రంగారెడ్డిగూడ బీసీ జనరల్, కల్లేపల్లి జనరల్ మహిళగా కేటాయించారు.

సంక్షిప్తంగా..

గ్రూప్–2లో మెరిసిన సురాజ్



గండేడ్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో గండీడ్ మండలంలోని పీర్లబండతండాకు చెందిన పాత్లావత్ సురాజ్ ఉత్తమ ఫలితం సాధించాడు. పాత్లావత్ బద్రియనాయక్, అంబికాభాయి దంపతుల ప్రథమ పుత్రుడు. ఏఎస్‌ఓ ఉద్యోగానికి ఆయన ఎంపికయ్యారు. పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్‌పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



పాలమూరు: రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) 38వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ సీఐ రవికుమార్‌సింగ్, ఏఎస్‌ఐ అబ్దుల్ కమ్మర్, హెడ్‌కానిస్టేబుల్ శేఖర్, కానిస్టేబుల్ పొన్నం పాల్గొన్నారు.

ఒకేరోజు ఇద్దరి మృతితో విషాదం





అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలో ఇద్దరు సమీప బంధువులు ఒకే రోజు మృతి చెందడంతో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన జింకలి మాసన్న(65) కొన్నాళ్ల నుంచి అనారోగ్యానికి గురై ఆదివారం ఉదయం ఇంటి వద్దే అస్వస్థతకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య గౌరమ్మ, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మాసన్న సమీప బంధువైన బడా వెంకటన్న(60) మాసన్న ఇంటికొచ్చి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. అంత్యక్రియలు పూర్తి కాకముందే వెంకటయ్య అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. బంధువులు వెంటనే ప్రైవేటు ఆస్పత్రి, అక్కడి నుంచి జానంపేట పీహెచ్‌సీకి అటు నుంచి జిల్లాకేంద్రానికి తరలించారు. చికిత్స అందించేలా మృతిచెందాడు. మృతుడికి భార్య అంజమ్మ, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఉదయం చనిపోయిన బంధువు అంత్యక్రియలకు వెళ్లి సాయంత్రం మరొకరు మృత్యుచెందడంతో ఇద్దరి ఇళ్లల్లో విషాదం నెలకొంది.

నేలకూలిన ఇంటి పరిశీలన

హన్వాడ: మండలంలోని గొండ్యాల్‌కు చెందిన పద్మమ్మ ఇల్లు ఇటీవల కురిసిన వర్షానికి ఆదివారం కూలింది. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టిగోడలతో నిర్మించిన ఇల్లుళ్లు కావడంతో సగ భాగం పూర్తిగా నేలకొరిగింది. ఇంట్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా ఇంట్లోని నిత్యావసర సరుకులు, ధాన్యం మట్టిదిబ్బల కిందపడ్డాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కిష్ట్యానాయక్ ఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, పరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఆదివారం భగత్‌సింగ్ జయంతిని నిర్వహంచారు. ఈమేరకు న్యూటౌన్‌లోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మాట్లాడుతూ.. ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న భారత స్వాతంత్ర్య ఉద్యమానికి భగత్‌సింగ్ మరణం ఒక ఊపునిచ్చిందని, చిన్న వయసులో చావును ముద్దాడి భారతీయుల తెగువను చాటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనాథ్, భరత్, నందు, హేమలత, అజయ్, రాము, మణికంఠ, జాఫర్, నవ్య, వినయ్, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, లక్ష్మణ్, రాజశేఖర్, కో కన్వీనర్ లక్ష్మణ్, రాజశేఖర్, మహేశ్, ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఎల్ క్రికెట్ జట్ల జెర్సీలు విడదల

నవాబుపేట: మండల కేంద్రంలో దసరా సందర్భంగా నిర్వహిస్తున్న ఎన్‌పీఎల్ క్రికెట్ టోర్నీకి చెందిన జట్ల జెర్సీలను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాచారి విడదల చేశారు. ఆదివారం ఆయన జేకే ట్రస్టు కార్యాలయంలో క్రీడాకారుల సమక్షంలో కొత్త జెర్సీలు విడదల చేసి క్రీడాకారులకు అందించారు. మండల కేంద్రంలో 4 రోజులు క్రికెట్ సంబురాలు జరగనున్నాయి. కార్యక్రమంలో వ్యాపార సంఘం మండలాధ్యక్షుడు సుధాకర్, క్రీడాకారుల సంఘం నాయకులు శ్రీనివాస్, శివ, ప్రకాశ్, భాను, సలావుద్దీన్, మల్లేశ్, నరేశ్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వ కార్యాలయాల్లో నడుస్తున్న అద్దె వాహనాలకు ఇవ్వాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని అద్దె వాహనాల సంఘం జిల్లా అధ్యక్షుడు రఘుగౌడ్ అన్నారు. ఆదివారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో జరిగిన సంఘం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రఘుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కవీరం, ఉపాధ్యక్షుడిగా ధర్మానాయక్ ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ.. వివిధ శాఖల్లో జిల్లా అధికారులకు నడుస్తున్న వాహనాలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, బిల్లులు రాకపోవడంతో వాహనాల కిస్తులు చెల్లించలేకపోతున్నామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో అబ్దుల్ రహమాన్, నరేశ్‌యాదవ్, సూర్యనాయక్, అర్షద్, తిరుపతి, సుధాకర్‌రెడ్డి, రాకేశ్, కనకప్ప, నిరంజన్, రమేశ్, ఆంజనేయులు, నర్సింహ, విజయ్, శేఖర్, యాదయ్య, శివప్రసాద్, జీవన్, రాజుగౌడ్, శివకుమార్ పాల్గొన్నారు.

మహాచండీ.. కాత్యాయని



అప్పన్నపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీలో చండీమాతకు పూజలు చేస్తున్న భక్తులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 7వ రోజు దుర్గామాతను మహాచండీదేవిగా అలంకారం చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రం శివారులోని హైసింగ్ బోర్డు కాలనీలో ప్రతిష్ఠించిన అమ్మవారిని మహాచండీ అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు సామూహిక పూజలు నిర్వమించారు.

దేవరకద్ర: దేవరకద్రలోని ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయ అవరణలో మహాచండిదేవి రూపంలో అలంకారం చేసి పలువురు దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా పూజ లు నిర్వహించారు. దేవరకద్రలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్దకు మహిళలు అభిషేక జలం కళశాలతో ఊరేగింపుగా చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి అభిషేకం చేసి కాత్యాయనిదేవి అలంకారంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు.

నవాబుపేట: మండలంలోని పర్వతాపూర్ మైసమ్మ ఆదివారం కన్యాక పరమేశ్వరిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున పాల్గొని పూజలు చేశారు.

రూ.2.22లక్షలతో అలంకరణ

జడ్చర్ల: మండలంలోని గొల్లపల్లి శివారులోని లలితాంబికా తపోవనంలో ఆదివారం అమ్మవారికి రూ.2,22,222 నగదుతో అలంకరణ చేశారు. రూ.10నుంచి మొదలుకుని రూ.500 వరకు నోట్లను అలంకరణలో వినియోగించారు. చుట్టూ రంగురంగుల కరెన్సీతో ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

- గండేడ్ మండలంలోని వెన్నాచేడ్, గండేడ్, కొంరెడ్డిపల్లి, రంగారెడ్డిపల్లి, రెడ్డిపల్లి, మన్సూర్‌పల్లి, ప గిడ్యాల్, పెద్దవార్వాల్ తదితర గ్రామాల్లో ఆదివా రం అమ్మవారు చండీదేవి రూపంలో దర్శనమిచ్చారు.

జడ్చర్ల టౌన్: పట్టణంలోని పలు మండపాల్లో అమ్మవారిని ఆదివారం మహాచండిదేవీగా అలంకరించారు. కావేరమ్మపేట బంగారు మైసమ్మ, విద్యానగర్ కాలనీలోని రేణుకా ఎల్లమ్మ, సకలదేవతల ఆలయాల్లో అమ్మవారిని మహాచండిదేవీగా అలంకరించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో లక్ష్మీదేవీగా అలంకరించారు. ప్రాంగణంలో మహాలక్ష్మీదేవి, కుబేరస్వామి, శ్రీనీలదేవీ అలంకారాలతో ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు.

భూత్పూర్: మున్సిపాలిటీలోని భూత్పూర్, అమిస్తాపూర్‌తోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడోరోజు దుర్గాదేవి అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమించారు. భూత్పూర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అపన్నపల్లికి చెందిన భజన బృందం అఖండ భజన చేశారు.



కళశాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు



అమిస్తాపూర్‌లో అన్నపూర్ణదేవిగా దుర్గామాత



లలితాంబికా తపోవనంలో ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు



దేవరకద్రలో మహాచండీదేవి అలంకారంలో దుర్గామాత